RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

గోదావరి వరద ముప్పుపై యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం 2


| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 149 | జూన్ 28 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 149 | JUN 28 Sunrday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## పుంజుకున్న నైరుతి రుతుపవనాలు

### రాబోయే ఏడు రోజులు విస్తారంగా వర్షాలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**
రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు పడక, తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఊరటనిచ్చే చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడం వల్ల ఇప్పటివరకు రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం ఇవి చాలా చురుగ్గా కదులుతున్నాయని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రాబోయే ఏడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర మరియు తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని అంచనా వేసింది. వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలకు ఇప్పటికే 'ఎల్లో అలర్ట్' జారీ చేశారు. వీటితో పాటు హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో

➢ మిగతా 2వ పేజీలో..

## ఆర్టీసీ కార్మికుల హామీలన్నింటినీ నెరవేరుస్తాం

### మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) కార్మికులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడిన ఆయన, కార్మికులు కోరిన 32 డిమాండ్లలో ఇప్పటికే 29 అంశాల పరిష్కారానికి యాజమాన్య పరిధిలో ఈడీల కమిటీ ద్వారా అవసరమైన చర్యలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం పీఆర్సీ (వేతన సవరణ) జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని నొక్కి చెప్పారు. కొందరు కార్మిక సంఘాల నాయకులు ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను వక్రీకరిస్తూ, కార్మికులను మరియు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని హితవు పలికారు. ఆర్టీసీ సమస్యలపై గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిశోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితర ఉన్నతాధికారులతో పాటు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో దాదాపు 14 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు.
ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియపై ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని మంత్రి తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అవసరమైన విధివిధానాల (గైడ్‌లైన్స్) రూపకల్పన కమిటీలో కార్మిక ప్రతినిధులు

➢ మిగతా 2వ పేజీలో..

## సీషెల్స్ పర్యటనకు ప్రధాని మోదీ

### శతాబ్దాల చరిత్ర గల వృద్ధ తాబేలుపై ఆసక్తి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
భారత్, సీషెల్స్ దేశాల మధ్య ఐదు దశాబ్దాల సుదీర్ఘ దౌత్య బంధానికి ప్రతీకగా వచ్చే వారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిందూ మహాసముద్ర ద్వీప దేశమైన సీషెల్స్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ఆయన గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం ప్రధాని మోదీ అక్కడ ప్రసిద్ధ నేషనల్ బొటానికల్ గార్డెన్స్‌ను సందర్శించి, ఇరుదేశాల స్నేహసంబంధాల జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో, సీషెల్స్ ద్వీపానికి చెందిన ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జంతువుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సృష్టించిన 'జోనాథన్' అనే తాబేలు విశేషాలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. దాదాపు రెండు శతాబ్దాల చరిత్రాత్మక పరిణామాలకు సాక్షిగా నిలిచిన ఈ తాబేలు 1832లో జన్మించిందని, ప్రస్తుతం దీని వయసు సుమారు 194 ఏళ్లు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.
సీషెల్స్ మూలాలు ఉన్న ఈ అరుదైన తాబేలు ప్రస్తుతం దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రంలోని బ్రిటీష్ ద్వీపమైన సెయింట్ హెలీనాలో సంరక్షణలో ఉంది. వయసు పైబడటం వల్ల ఈ వృద్ధ తాబేలుకు కంటి చూపు మందగించడంతో పాటు వాసన పసిగట్టే శక్తి కూడా కొంతమేర క్షీణించింది. అయినప్పటికీ, వెటర్నరీ వైద్యుల నిరంతర పర్యవేక్షణ మరియు ప్రత్యేక పోషకాహార సంరక్షణ కారణంగా

➢ మిగతా 2వ పేజీలో..

## వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

### విదేశాంగ మంత్రి మార్కో రూబియో




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారతదేశంలో పర్యటించే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. వైట్ హౌస్‌లో జరిగిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయడం కోసం ఇప్పటికే ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభమయినట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనకు సంబంధించిన సన్నాహాలను వ్యక్తిగతంగా సమీక్షించడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను స్వయంగా భారతదేశాన్ని సందర్శించనున్నట్లు రూబియో స్పష్టం చేశారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి వైట్‌హౌస్ పీఠాన్ని అధిరోహించిన తర్వాత భారత్‌కు రావడం ఇదే తొలిసారి కానుంది. ఈ సందర్భంగా భారత్-అమెరికా దేశాల మధ్య ఉన్న సంబంధాలను ఆయన అద్భుతమైనవంటూ కొనియాడారు. వాషింగ్టన్‌కు న్యూఢిల్లీ అత్యంత సన్నిహిత మరియు వ్యూహాత్మక భాగస్వామి అని, ప్రధాని నరేంద్ర మోదీ మరియు అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న వ్యక్తిగత

➢ మిగతా 2వ పేజీలో..

## రెండు సంవత్సరాలలో 500 నగరాలకు 'భారత్ ట్యాక్సీ' సేవలు

### హోం మంత్రి అమిత్ షా



**గాంధీనగర్ జనసంఘర్షణ**
సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ గుజరాత్‌లో 'భారత్ ట్యాక్సీ' సేవలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం గాంధీనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే రెండేళ్ల కాలంలో ఈ సరికొత్త ట్యాక్సీ సేవలను దేశవ్యాప్తంగా సుమారు 500 నగరాలకు విస్తరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మారుతున్న కాలంలో ట్యాక్సీ రవాణా అనేది సామాన్యుడికి ఒక నిత్యావసరంగా మారిందని, అయితే ప్రస్తుతం మార్కెట్లో

➢ మిగతా 2వ పేజీలో..

# ఆర్టీసీ కార్మికుల హామీలన్నింటినీ నెరవేరుస్తాం

**మొదటిపేజీ తరువాయి..** తప్పనిసరిగా ఉండాలని నాటి ఉమ్మడి సమావేశంలో నిర్ణయించామన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే నాయకులు అధికారిక గుర్తింపు పొందిన సంఘం నుంచే ఉండాలి కాబట్టి, విలీన కమిటీ ఏర్పాటు కంటే ముందే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నోడల్ అధికారిగా నియమించిందని, త్వరలోనే షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విలీనం తరహాలో ఇక్కడ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే దూరదృష్టితోనే, గుర్తింపు పొందిన కార్మిక నేతలను విలీన కమిటీలో భాగస్వామ్యం చేయాలని భావిస్తున్నట్లు వివరించారు. ఈ తరుణంలో కొందరు నాయకులు ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటూ విలీన ప్రక్రియను వివాదాస్పదం చేయడం సరికాదని, మాట మీద నిలబడే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను కాపాడటానికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# సీషెల్స్ పర్యటనకు ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** ఈ వృద్ధ జీవి ఇప్పటికీ ఎంతో ఆరోగ్యంగా జీవిస్తోంది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేసే ఈ పర్యటనలో భాగంగా, సీషెల్స్ బొటానికల్ గార్డెన్స్‌లో ఉన్న ఇలాంటి మరికొన్ని ప్రాచీన జెయింట్ తాబేళ్లను కూడా ప్రధాని మోదీ వీక్షించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## తక్కువ ధరకు బంగారం అంటూ బురిడీ

**పారిపోతుండగా సూర్యాభాయ్ అరెస్ట్**

**హైదరాబాద్, :** గోల్డ్ మ్యాన్ సూర్యభాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ అమాయకులను సూర్య భాయ్ బురిడీ కొట్టించాడు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే.. ఏకంగా బాధితులపై కేసు పెట్టాడు. చివరకు అసలు రంగు బయటపడటంతో పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గోల్డ్ మ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తక్కువ ధరకే విదేశీ బంగారం ఇస్తానంటూ అమాయకుల నుంచి సూర్య భాయ్ లక్షలాది రూపాయలను వసూలు చేసి భారీ మోసానికి తెరతీశాడు. గోల్డ్ మ్యాన్ మాటలు నమ్మి హిమాయత్‌నగర్, నీలోఫర్‌కు చెందిన బాధితులు దాదాపు రూ.30 లక్షలు ఇచ్చారు. అయితే బంగారం ఇవ్వకపోవడంతో సూర్య ఇంటికి వెళ్లిన బాధితులు.. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని కోరారు. దీంతో తన వద్ద ఉన్న మూడు ఐఫోన్లను ఇచ్చి వాటి విలువ రూ.10 లక్షలు అని, అలాగే రూ.20 లక్షల చెక్ ఇచ్చి బాధితులను పంపించేశాడు. అనంతరం బాధతులపైనే సూర్య భాయ్ తిరిగి పోలీసులకు ఫిర్యాదు చేశాను. తనను బెదిరించి ఫోన్ లాక్కెల్లారంటూ సూర్య భాయ్ పోలీసులను తెలిపారు. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజామన్ని బయటపెట్టారు. తక్కువ ధరకే బంగారం పేరుతో సూర్య భాయ్ మోసం చేశారంటూ అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును నారాయణగూడకు బదిలీ చేశారు. అయితే అరెస్ట్ భయంతో సూర్య భాయ్ హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా షాద్‌నగర్‌లో పోలీసులు పట్టుకున్నారు.

# పుంజుకున్న నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి..** ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు జల్లులు పడే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో వచ్చిన ఈ మార్పుల నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. జూలై 2వ తేదీ వరకు ఈ వర్షాలు నిరంతరాయంగా కొనసాగుతాయని, ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొంది. మరోవైపు రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో నగరవాసులకు ఉక్కపోత నుండి తీవ్ర ఉపశమనం లభించింది. ఉదయం నుంచే ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉండగా, మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నందున, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## గోదావరి వరద ముప్పుపై యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం

గోదావరి నదికి వచ్చే వరదల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి మరియు పంట నష్టాలు వాటిల్లకుండా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో గోదావరి వరదల ముందస్తు ప్రణాళికలు, ముందస్తు నష్టనివారణ చర్యలపై శనివారం ఆయన జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గోదావరి పరివాహక ప్రాంతాలైన భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగాన్ని ఇప్పటికే సర్వసన్నద్ధం చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అలాగే రాబోయే పుష్కరాలను కూడా పరిగణనలోకి తీసుకుని గోదావరి తీర ప్రాంతాలను మరియు జిల్లాను ఎంతో పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.

వరదలు సంభవించినప్పుడు ప్రధాన రహదారులు దెబ్బతిని బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే అవకాశం ఉన్న ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాంటి ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు, గర్భిణీలకు చికిత్స, నిత్యావసర వస్తువుల రవాణాకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పక్కా యాక్షన్ ప్లాన్‌తో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాకాలంలో ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని, సురక్షిత తాగునీరు మరియు అత్యవసర వైద్య సేవల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు ధీమా కల్పించాలని స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, మేయర్ మూడ్ గణేష్‌లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల కల పూర్తయ్యిందన్న రైతులు

**చంద్రబాబుతో భేటీలో రైతలు భావోద్వేగం**

**మార్కాపురం, :** రైతులతో సీఎం చంద్రబాబు సమావేశం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని రైతులు, నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల నుంచి సమావేశానికి రైతులు తరలివచ్చారు. పొలాల మధ్య రైతులు, నిర్వాసితులతో సీఎం సమావేశమయ్యారు. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామంటూ.. రైతులు కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురయ్యారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఆర్ అండ్ ఆర్ కూడా సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని వెలిగొండ నిర్వాసితులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును రైతులు కోరారు. ఈ సమావేశానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, డీబీవీ స్వామి,

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

**మొదటిపేజీ తరువాయి..** స్నేహం ఇరుదేశాల ద్వైపాక్షిక బంధాలను మరింత పటిష్టం చేస్తోందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో ఇరు దేశాల అధినేతలు వాణిజ్య ఒప్పందాలపై విస్తృతంగా చర్చించారని, ప్రస్తుతం ఆ చర్చలు తుది దశకు చేరుకున్నాయని రూబియో వెల్లడించారు. ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఖరారవుతుందని, దీనివల్ల ఇరుదేశాల ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అమెరికా విదేశాంగ మంత్రి ముక్తకంఠంతో ప్రశంసించారు. తాను ప్రధాని మోదీకి పెద్ద అభిమానినని చెప్పుకొచ్చిన రూబియో, మోదీ తన దార్శనికతతో భారతదేశాన్ని ఒక తిరుగులేని ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు. కేవలం వాణిజ్యమే కాకుండా, ఇంధన రంగంలో సరఫరాను పెంచేందుకు కూడా భారత్-అమెరికాలు భుజం భుజం కలిపి పనిచేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రపంచంలో అత్యధిక చమురు శుద్ధి సామర్థ్యం (రిఫైనింగ్ కెపాసిటీ) ఉన్న అతికొద్ది దేశాలలో భారత్ కూడా ఒకటి కావడం ఇరుదేశాల ఇంధన భాగస్వామ్యానికి మరింత బలాన్ని ఇస్తోందన్నారు. దీంతో పాటు వ్యూహాత్మక భద్రత పరంగా కీలకమైన 'క్వాడ్' (ఖఖూణ) కూటమి దేశాల అధినేతల సమావేశాన్ని కూడా వీలైనంత త్వరగా నిర్వహించడానికి అమెరికా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రెండు సంవత్సరాలలో 500 నగరాలకు 'భారత్ ట్యాక్సీ' సేవలు

**మొదటిపేజీ తరువాయి..** ఉన్న కార్పొరేట్ రవాణా యాప్‌లు ఒక క్రమపద్ధతి ప్రకారం తీవ్రమైన శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రైవేట్ ఆపరేటర్లు అధిక శాతం లాభాలను తామే దండుకుంటూ, క్షేత్రస్థాయిలో కష్టపడే వర్కర్లను వేధించిన ఘటనలు ఎన్నో ఉన్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే డ్రైవర్లే స్వయంగా భాగస్వాములుగా ఉండేలా కోఆపరేటివ్ మోడల్‌లో ఈ యాప్‌ను తీసుకొచ్చామని, ఇందులో ఎలాంటి శ్రమదోపిడీకి తావుండదని ఆయన హామీ ఇచ్చారు. వాహనాలు నడిపే వారిని కేవలం డ్రైవర్లుగా పిలవడం కంటే 'సారథులు' అని పిలవడమే గౌరవప్రదంగా ఉంటుందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఈ వినూత్న రవాణా వ్యవస్థలో ఇప్పటికే దేశవ్యాప్తంగా దాదాపు 7 లక్షల మంది సారథులు భాగస్వాములుగా చేరి, సుస్థిరమైన ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని హోం మంత్రి వెల్లడించారు. భారత్ ట్యాక్సీలో ప్రయాణ ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ వస్తున్న వాదనలను ఆయన పూర్తిగా కొట్టిపారేశారు. తమ యాప్‌ను మార్కెట్ పోటీ నుంచి తప్పించేందుకు ప్రత్యర్థి కార్పొరేట్ సంస్థలు కావాలనే వ్యూహాత్మకంగా ధరలను తగ్గిస్తూ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అయితే ప్రత్యర్థులు ఇలా ఎంతకాలం చేయగలరని ప్రశ్నించిన ఆయన, భారత్ ట్యాక్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ అలసిపోదని, యుద్ధ మైదానాన్ని వీడకుండా నిలిచి పోరాడి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో గతంలో ఇతర కోఆపరేటివ్ సంస్థలు సాధించిన అద్భుత విజయాలను గుర్తు చేస్తూ, ఈ భారత్ ట్యాక్సీ దీర్ఘకాలిక భవిష్యత్తుకు మరియు అభివృద్ధికి ఇటు వినియోగదారులు, అటు సారథులే పూర్తి బాధ్యులని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో రవాణా రంగం గణనీయంగా విస్తరించిందని, కుంభమేళా వంటి భారీ ప్రజా ఉత్సవాలలో ద్విచక్ర వాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా మారి ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్నాయని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా కొనియాడారు.

## బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం

**మేకను ఎత్తుకెళ్లిందంటున్న గ్రామస్థులు**

**నిజామాబాద్, :** జుక్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. గ్రామ శివారులో మేత మేస్తున్న గొర్రెల గుంపులోకి వచ్చిన చిరుత.. ఓ మేకపిల్లను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు అక్కడ కనిపించిన అడుగుజాడలను పరిశీలించి అవి చిరుత పాదాలేనని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో రైతులు, పశువుల కాపరులు, గ్రామ ప్రజలు ఒంటరిగా పొలాలు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, చిరుత కనిపించినా లేదా ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామ పరిసరాల్లో చిరుత సంచారం నేపథ్యంలో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. అటవీ శాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైతే చిరుతను బంధించేందుకు

# ఆదివాసి హక్కుల గుండెకాయ 1/70 చట్టాన్ని కాపాడుకుందాం

- ఆదివాసీ సంక్షేమ పరిషత్
- తెలుగు రాష్ట్రాల అత్యవసర సమావేశం
- ఆంధ్రప్రదేశ్ ఏఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జూన్ 27(జనసంఘర్షణ):** భద్రాచలం, సుప్రీంకోర్టులో 1/70 చట్టానికి వ్యతిరేకంగా, ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను పూర్తిగా కాలరాసే విధంగా సుమారు 1700 మంది గిరిజనేతరులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం భద్రాచలం కేంద్రంగా జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను పాల్గొని ప్రసంగిస్తూ.. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా గట్టి అల్టిమేటం జారీ చేశారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన 'జీవో నెంబర్ 3' విషయంలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్యం వల్ల, అలాగే ఆదివాసి ప్రజాప్రతినిధుల చేతకానితనం, నిస్సహాయత వల్లనే సుప్రీంకోర్టులో ఆ జీవో కొట్టివేయబడిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఇదే ధోరణితో ప్రస్తుత పాలకులు సైతం కేవలం గిరిజనేతరుల ఓట్ల కోసం, ఏజెన్సీ ప్రాంతాలలో వారిని పెంచి పోషించి అన్ని రకాల హక్కులు కల్పించాలనే కుట్రపూరిత ఆలోచనతో ఉన్నారని, అందులో భాగంగానే ఉమ్మడిగా 1/70 చట్టాన్ని,భూ బదలాయింపు నిరోధక చట్టం,రద్దు చేయడానికి తెరవెనుక కుతంత్రాలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి, ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా 1700 మంది వేసిన ఈ కేసుపై సుప్రీంకోర్టులో అత్యంత బలీయమైన 'కౌంటర్ అఫిడవిట్' దాఖలు చేయాలని, ఆ పిటిషన్‌ను పూర్తిగా కొట్టివేసేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు తమ ఐక్యతను చాటాల్సిన క్లిష్ట సమయం ఆసన్నమైందని, ఇప్పుడు కూడా "నా రాజకీయ పార్టీ, నా నాయకుడు" అంటూ స్వార్థంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా విడిపోతే భవిష్యత్తులో ఆదివాసుల మనుగడ, ఉనికి తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం రద్దు వెనుక ఉన్న ఈ భారీ కుట్రలను తిప్పికొట్టాలంటే ఆదివాసి సమాజం అంతా కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీలలో పదవుల్లో కొనసాగుతున్న ఆదివాసి ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఆయా పార్టీలకు ఊడిగం చేయడం మానేసి, తమ జాతికి గుండెకాయ లాంటి 1/70 చట్టానికి జరుగుతున్న నష్టాన్ని గుర్తించి ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకురావాలని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్డ్ పరిధిలోకి వచ్చే ఏజెన్సీ ప్రాంతాలలో చట్ట సవరణల పేరుతో అడుగుపెట్టడం అంటే ఆదివాసులను నిలువునా పూడ్చిపెట్టడమేనని, ఈ కుట్రలో భాగంగానే చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం లేదా రద్దు చేయించడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఈ చట్టం రద్దయితే పాలకులకు, గిరిజనేతరులకు ఏజెన్సీలోని అపారమైన ఖనిజ సంపదను, విలువైన భూములను పూర్తిగా దోచుకునే చట్టబద్ధమైన



హక్కు దొరుకుతుందని హెచ్చరించారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖనిజ వనరులను మల్టీ నేషనల్, బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పి, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని అడవులను విచ్చలవిడిగా నాశనం చేస్తున్నారని ఆరోపించారు. భూములు అమ్ముకోవడానికి, కొనుగోలు చేయడానికి వెసులుబాటు కల్పించాలనే దురాశతోనే గిరిజనేతరులు 1/70 చట్టాన్ని తొలగించాలని లేదా సవరించాలని కోర్టులను ఆశ్రయించారని, ఇది నేరుగా ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై జరుగుతున్న దాడేనని పేర్కొన్నారు. ఇదే గనుక జరిగితే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు నిలువ నీడ కూడా ఉండదని, అందుకే ప్రతి ఒక్కరూ "మేలుకో ఆదివాసి మేలుకో - ఏజెన్సీ కాపాడుకో.. నీ చట్టాలను కాపాడుకో" అంటూ గళమెత్తాలని పిలుపునిచ్చారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ నాయకులు కోర్స వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాసు, ఉపాధ్యక్షులు సోయం కామరాజు తెలుగు రాష్ట్రాల ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ముఖ్య నాయకులతో పాటు, ఆంధ్రప్రదేశ్ నుంచి పోలవరం జిల్లా అధ్యక్షులు కూర చిట్టిబాబు, పలువురు ఆదివాసి ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లితో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం

- వర్ని పోలీస్ స్టేషన్లో భర్త ఫిర్యాదు

**నిజామాబాద్ బ్యూరో./జూన్ 27/(జన సంఘర్షణ)** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మంగలి లచ్చయ్య అను అతను పోలీస్ స్టేషన్కు వచ్చి తన భార్య మంగలి కల్పన వయస్సు 27 సంవత్సరాలు, వాళ్ళ ఇద్దరు ఆడపిల్లలు మంగలి అక్షర వయసు నాలుగు సంవత్సరాలు, శ్రీవిద్య వయసు రెండు సంవత్సరాలు, తేదీ 22-6-2026 రోజున మధ్యాహ్నం 2:30 నిమిషాల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లినారని ఇప్పటివరకు వారి ఆచూకీ దొరకకపోవడంతో భర్త మంగలి లచ్చయ్య వర్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.







తన భార్య ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు గులాబీ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నది ఎత్తు 5 అడుగుల ఐదు అంగుళాలు ఉండి తెలుగు భాష మాట్లాడగలదు అని తెలిపినాడు. తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం కావడం పట్ల ఆమె పిల్లలతో బతికి ఉన్నారా? లేక ఎక్కడైనా పడి చనిపోయారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఐదు రోజుల నుంచి వారి ఆచూకీ లభ్యం కాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు వారి కసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- ప్రత్యేక అధికారులు గుడిసెలలో నివాసం ఉండే వారిని గుర్తించి నివేదిక అందించాలి.
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27(జన సంఘర్షణ)** నిరుపేదలకు నీడ కల్పించాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాకు మంజూరైన (8953) ఇళ్లకు గాను 81.శాతంతో (7271) ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి అయిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతాయుతంగాతీ వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పర్యటించి, నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం స్టేజీలవారీగా ఇళ్లను తుది దశకు పురోగతిలోకి తీసుకురావాలన్నారు. ఇసుక, గ్రావెల్ విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ ప్రారంభించని ఇండ్లను వెంటనే ప్రారంభించి జూలై 15 వరకు పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజూ ఎన్ని ఇళ్లు పూర్తి అవుతున్నాయన్న అంశం మీద సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉండి ఇండ్లు నిర్మించుకోలేని నిరుపేదలు మహిళా స్వయం సహాయక సభ్యులుగా ఉన్నట్లయితే డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేసి ఇండ్లు



నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఇప్పుడు గుడిసెలో నివసించే వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు పోతున్నామన్నారు..



రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆదేశాలతో అన్ని గ్రామాలు, నగర జనాభా ప్రాతిపదికన ఇళ్లు కేటాయించి లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేక అధికారులు జిల్లాలోని ఆయా మండలాల్లో గుడిసెల్లో నివసించే వారిని త్వరితగతిన గుర్తించి నివేదికలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్స్ డిఈలు,ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడె పాపయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు జూన్ 27 (జన సంఘర్షణ)** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బోడు గ్రామంలో పర్యటించారు. ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన మాడె పాపయ్య నివాసానికి ఆయన వెళ్లారు. అక్కడ పాపయ్య కుటుంబ సభ్యులను కలుసుకుని, ఈ విషాద ఘటనకు గల కారణాలను మరియు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి



కొండంత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పాల్గొన్నారు. వారు కూడా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, పోశాలు, సర్పంచులు కోరం శుభాష్ చంద్ర బోస్, సురేష్, కోరం హనుమంతు, మరియు ముఖ్య నాయకులు సర్దార్, సంజయ్, రవి, శేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబానికి తమ మద్దతును ప్రకటించారు.

# శ్రీ సాయిబాబా గుడి 16వ వార్షికోత్సవం

- శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , సత్తుపల్లి, జూన్ 27(జనసంఘర్షణ):**



సత్తుపల్లి పట్టణం, శ్రీ సాయి బాబా గుడి సన్నిధిలో, గుడి 16వ వార్షికోత్సవం సందర్భంగా పూజ కార్యక్రమంలో భక్తులుతో కలిసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, సాయి బాబా గుడి ఆలయ కమిటీ, మొరిశెట్టి సాంబశివరావు, భక్తులు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా స్థాయి సమీక్ష సమావేశం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం జూన్ 27 (జనసంఘర్షణ):** భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వచ్చే వరదల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో గోదావరి వరదల పరిస్థితి, ముందస్తు జాగ్రత్తలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రత, సహాయక చర్యలు, పునరావాస




ఏర్పాట్లు, అత్యవసర సేవల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వసుపులేటి వీరబాబు, వరదల సమయంలో ప్రజలకు అవసరమైన సహాయ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులతో చర్చించారు. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# వివాహానికి హాజరైన డాక్టర్ మోహన్ నాయక్

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27: (జన సంఘర్షణ)** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగరాజు - యాదమ్మ ల కుమారుడు భరత్ వివాహం గౌతమి తో అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి వివాహానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ హాజరై వధూవరులకు



అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పవన్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, నియోజకవర్గ అధ్యక్షులు సాపరవి, రమేష్, కృష్ణ, లక్ష్మయ్య, శ్రీను, పుల్ సింగ్, మురళి, మధు, రవి, రావూజ్యా, సురేష్, బాలకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
ఆదివారం
28 జూన్ 2026

# జూలై 1నుంచి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

- చెత్తను నాలుగు విభాగాలుగా విడదీసి తీసుకోవాలి.
- సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27(జన సంఘర్షణ)





జూలై ఒకటవ తేదీ నుంచి జిల్లాలో చెత్త వేరు చేసి తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జులై ఒకటవ తేదీ నుంచి చెత్తను వేరు చేయకుండా ఇవ్వరాదన్నారు. ఇండ్లలోని వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హోటల్స్, హాస్టల్స్, పరిశ్రమలు, రెస్టారెంట్లు, ధాబాలు, హాస్పిటల్స్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సొంతంగా వ్యర్థాల నిర్వహణ చేసుకోవాలన్నారు. వాటన్నింటికీ ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్త సేకరణ కోసం నాలుగు వేరు వేరు డబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ శాఖల సమన్వయం తప్పనిసరి. జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపీడీవోలు,ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి విజయేంద్ర, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి బ్యూరో /జూన్ 27/(జన సంఘర్షణ)





దోమకొండ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ప్రత్యేక అధికారి, కలెక్టర్. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పాఠశాలలో విద్య, వసతి, ఆహారం, ఇతర సౌకర్యాలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు, విద్యాభ్యాసం, వసతి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్‌లు) నిర్వహిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా దోమతెరలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, విద్యార్థులందరికీ యూనిఫాంలు అందజేశారా అని ఆరా తీశారు. యూనిఫాం వస్త్రం అందిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా కొలతలు తీసి కుట్టించి విద్యార్థులకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయా అనే విషయాన్ని తెలుసుకుంటూ, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. భోజనం చేస్తున్న విద్యార్థినులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ, అన్నం తక్కువగా, కూరలు, ఆకుకూరలు, పప్పు, గుడ్లు వంటి పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడ్డించిన కూరలను పూర్తిగా తినాలని, ఆహారాన్ని వృథా చేయకూడదని చెప్పారు. విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఉపాధ్యాయులు, వార్డెన్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రతి విద్యార్థి సరైన మోతాదులో పోషకాహారం తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి, మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

# బాన్సువాడ కల్కి చెరువు కట్టకు...

- మరమ్మత్తు ... పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం"

బాన్సువాడ,/ జూన్ 27 /(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా బాన్సువాడ కల్కి చెరువుకు, బుంగ మరమ్మతు పనులను శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ ముంగ మరమ్మతు పనుల కోసం రూ. 27 లక్షల 60 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి అనుగుణంగా పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చెరువు ద్వారా రైతులకు సాగునీరు అందుతున్నందున మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేసి నీటి వృథాను అరికట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో ఇరిగేషన్ డి ఈ శ్రీ చంద్, ఏఈ నితిన్, ప్రజా ప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఎరవాల కృష్ణారెడ్డి, నార్ల సురేష్ , బాబా, రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ శాఖ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు గోడ గడియారాల పంపిణీ



ఈరోజు మద్నూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గోడ గడియారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. 'ప్రతి ఇంటి అభివృద్ధి, నిరుపేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం' అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మద్నూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రూర్ మాజీ ఎస్సై సాయన్న సారు మాకు బాగా సతాయిస్తున్నారు

- గతంలో ఇలాంటి వార్తలు ప్రచురితం చేసిన పాపానికి అక్రమ కేసులు

రుద్రూరు అక్బర్ నగర్/జూన్ 27/ (జన సంఘర్షణ)





రుద్రూరు మండలం అక్బర్నర్ గ్రామానికి ఇద్దరు వ్యక్తులు తమకు ఎస్సై సాయన్న చాలా ఇబ్బంది పెట్టడం జరిగిందని మంత్రాల నేపంతో పోలీస్ స్టేషన్లో కూర్చోపెట్టి మాకు ఇబ్బంది పాలు చేయడం జరిగింది అక్రమ కేసులో పేరుతో భయభ్రాంతులకు గురి చేశారు అని ఆయన వల్ల చాలా ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి వద్దకు వెళ్లడం జరిగిందని అదేవిధంగా ఏసీపీ వద్దకు వెళ్లడం జరిగిందని కలెక్టర్ సిపి వద్ద కూడా వెళ్లడం జరిగిందని చివరికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వారికి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ సాయన్న దురాఘాతాలు మాపై అధికంగా కావడం ఒక దళితుడు కావడం వల్ల పోతురాజు శ్రీను పై కూడా దళితుడనే చిన్న చూపుతో వివక్ష చూపడమే కాకుండా ఇసుక లక్ష్మణ్ పై కూడా మంత్రాల నేపంతో ఇబ్బంది పాలు చేసి పోలీస్ స్టేషన్ను కూర్చోబెట్టి ఇబ్బంది పాలు చేయడం జరిగిందని వారు గతంలో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది ఇలాంటి వార్తలు ప్రచారం చేసినందుకు మాపై అక్రమ కేసు పెట్టడం సమంజసమేనా ఇలాంటి వార్తలు ఇంకా బాధితుల వార్తలతో మళ్లీ మీ ముందుకు వస్తూ ఉంటాం. గతంలో ఎస్ఐ సాయన్న ఉన్నప్పుడు బాధితులు ఇచ్చిన స్టేట్మెంటు పేపర్లో కూడా ప్రచురితమైంది అవి కూడా దీన్ని మనసులో ఉంచుకొని అక్రమ కేసు బనాయించడం సమంజసమేనా. అక్బర్ నగర్ గ్రామస్తులు పోతురాజు శీను, ఇసుక లక్ష్మణ్ పేర్కొన్నారు.

# గంగాయిపల్లి అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి

- ఐదుగురు అరెస్టు.
- రూ.11,230 నగదు, ఐదు ఫోన్లు స్వాధీనం.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)





మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడి నిర్వహించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టైన వారిలో ఇటిక్యాల రేవంత్ రెడ్డి, బానోత్ కంద్యా, నల్ల పేరమాన్లు,జిట్ట సత్యనారాయణ, ప్రశాంత్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.11,230 నగదుతో పాటు ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో జూదం పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన కర్రెల మనేవ్వ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వెంటనే స్పందించి స్థానిక నాయకుల ద్వారా 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్యామల శివరాములు, గ్రామస్తులు జోగేలి రాజు, హాజీ రఘుపతి మలయ్య, మ్యాకల రాజు పర్శరాములు, రమేష్ తదితరులు ఉన్నారు.

# మెదక్ పట్టణంలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ

- ఓటర్లు ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలి.
- వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)




మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ పట్టణంలోని పిట్లం బేస్ ప్రాంతం, వార్డు నెం.14, 15లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, బీఎల్ఓ నీలిమతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొని ప్రజలకు ఫారాలు నింపే విధానం,ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములై, ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. తొందరపాటుకు తావివ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలని కోరారు. వార్డు నెం.14, 15 పరిధిలోని ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో పాల్గొనాలని, ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిజామాబాద్ నార్త్ తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులో మార్పులు

- రికార్డ్ అసిస్టెంట్ రాహుల్ సస్పెండ్
- సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ బ్యూరో /జూన్ 27/(జన సంఘర్షణ)



అవినీతిలో మొదటి స్థానంలో ఉన్న రెవెన్యూ శాఖలో డబ్బులు ఇస్తే కానీ పని అంటూ లేదు. ఒకరి పేరుమీద ఉన్న భూములను మరొకరి పేరు మీద మార్చడంలో వీరు ఆరితేరినారు. అంతేకాకుండా జుక్కల్ మండల కేంద్రంలో వ్యవసాయ భూములు లేకున్నా భూములు ఉన్నట్లు పట్టాదారు పాస్ పుస్తకాలు రెవెన్యూ అధికారులు జారీ చేశారం టే రెవెన్యూ శాఖలో అవినీతి ఏ మేరకు పేరుకపోయిందో తేటతెల్లమవుతుంది. తాజాగా నిజామాబాద్ నార్త్ తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులో మార్పులు చోటు చేసుకున్నట్టు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠివిచారణలో తేలింది దీనికి బాధ్యుడైన రికార్డులను తారుమారు చేసినట్లు రికార్డు అసిస్టెంట్ రాహుల్‌పై ఆరోపణలు రావడంతో, రికార్డు అసిస్టెంట్ రాహుల్ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి. నార్త్ మండల పరిధిలో భూ రికార్డులో ట్యాపరింగ్ జరిగినట్లు నిర్ధారణ చేసిన కలెక్టర్ శాఖ పరమైన విచారణకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ విచారణ నివేదిక ఆధారం తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ఇలా త్రిపాఠి.

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు కన్నుమూత

◆ **తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు**

ఇల్లందు జూన్ 27 (జన సంఘర్షణ)



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి చెందిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు (1972-78) వంగా సుబ్బారావు కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే ఇల్లందు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. వంగా సుబ్బారావు మృతి పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిబద్ధత గల ప్రజా నాయకుడిగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన అందించిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేడు మెదక్‌లో బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)




మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని పిల్లి కొట్టాల సమీపంలోగల భారతీయ జనతా పార్టీ(బీజేపీ)నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం వుంటుందని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు, సీనియర్ నాయకులు, బీజేపీ ప్రజా ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బిజెపి కార్యకర్తలు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

◆ **జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాల్లో ప్రారంభం.**
◆ **జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు.**
◆ **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గణేశ్వర్ కోరారు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)




మెదక్ మున్సిపాలిటీలలోని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మెదక్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఘణేశ్వర్ తెలిపారు. ఉదయం8 గంటలకు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రారంభోత్సవం చేస్తారని అయన ప్రకటనలో తెలియజేశారు.జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేశామని,ఈ కార్యక్రమం కోసం పిల్లల నిపుణులైన వైద్యుల సేవలను కూడాతీసుకుంటున్నామని అన్నారు.ఐదు సంవత్సరాల వయసు లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పోలియో చుక్కలు వేయించని వారు 29,30 తేదీలలో తమ ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయించాలని, ప్రయాణాలలో వున్నవారు బస్ స్టేషన్ లో రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేయించాలని, ఇటుకబట్టీలు, వ్యవసాయపనులు, ఇతర పని ప్రదేశాలలో వున్న పిల్లలకోసం కూడా ప్రత్యేక ఎర్పాట్లు చేశామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ గణేశ్వర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు.పల్స్ పోలియో ప్రారంభోత్సవ విజయవంతం చెయ్యాలని కోరుతున్నామని అన్నారు.

## సినీ, యానిమేషన్ రంగాల్లో గ్రామీణ యువత రాణించాలి

చందూరు/జూన్ 27/(జన సంఘర్షణ)



నిజామాబాదు జిల్లా చందూర్ గ్రామానికి చెందిన గూడూరు హన్సిక్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కంప్యూటర్ గ్రాఫిక్స్ యానిమేషన్ కోర్సులో స్టేట్ ర్యాంకర్ గా నిలిచి మొట్ట మొదటి ప్రయత్నంగా ఓసిడి అనే షార్ట్ ఫిలిం తీశాడు. ఈ సందర్భంగా చందూర్ మండల్ ఏమార్వో వీరా సింగ్ చేతుల మీదుగా షార్ట్ ఫిలింను విడుదల చేయగా ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్నది.సినిమా అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. గూడూరు హన్సిక్ మాట్లాడుతూ.. గ్రామీణ యువత కూడా సినీ యానిమేషన్ రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ఈ రంగాన్ని ఎంచుకున్నాననీ, శరీర పరిశుభ్రతపై మానసిక రుగ్మత కలిగిన ఒక (ఓసిడి) విద్యార్థిగా నేను ఈ సినిమాలో నటించానని అన్నారు. ఇండియన్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీప్రసాద్ ,సాహో, ఓజి సినిమాలు చేసిన డైరెక్టర్ సుజిత్ చదువుకున్న కాలేజీ చెన్నై ఐవి ప్రసాద్ మీడియా స్టూడియోస్ లో సీట్ రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బిఎఫ్ఎ ఫిలిం మేకింగ్ కోర్సులో చేరినట్టు తెలిపారు. ప్రజల అభిమానం ఉంటే మునుముందు మరిన్ని మంచి సినిమాలతో ముందుకు వస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ రిటైర్మెంట్ అధికారి రాథోడ్ శంకర్, విక్టరీ పాఠశాల అధినేత కొడాలి రాశీచంద్రావు పాల్గొన్నారు.

## నూతన ఎక్సైజ్ మేజిస్ట్రేట్‌కు అభినందనలు తెలిపిన సీనియర్ లాయర్ దంతాల ఆనంద్

◆ **గురువును మించిన శిష్యురాలు: మేజిస్ట్రేట్ విజయను సత్కరించిన దంతాల ఆనంద్**
◆ **ఇల్లందు బార్ అసోసియేషన్‌కే గర్వకారణం: లాయర్ దంతాల ఆనంద్ ప్రశంసలు**

ఇల్లందు జూన్ 27 (జన సంఘర్షణ)



ఇటీవల నూతనంగా ఖమ్మం ద్వితీయ శ్రేణి (ఎక్సైజ్) మేజిస్ట్రేట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన క్షత్రి (టాగూర్) విజయ ఇల్లందులోని ప్రముఖ న్యాయవాది దంతాల ఆనంద్ నివాసానికి విచ్చేసారు. ఈ సందర్భంగా దంతాల ఆనంద్ నూతన మేజిస్ట్రేట్ విజయని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను (మెమెంటో) అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ ప్రత్యేక సమావేశంలో దంతాల ఆనంద్ మాట్లాడుతూ.. గతంలో తన వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేసిన విజయ ఈరోజు ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్‌గా ఉన్నత స్థానానికి ఎంపిక కావడం తనకు ఎంతగానో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని భావోద్వేగంతో వ్యక్తపరిచారు. తన వద్ద నైపుణ్యాలు నేర్చుకున్న వ్యక్తి ఇలాంటి ఉన్నత స్థాయికి చేరుకోవడం ఒక గురువుగా తనకు దక్కిన గొప్ప గౌరవమని ఆయన కొనియాడారు. విజయ ఈ ఘన విజయం ఇల్లందు బార్ అసోసియేషన్‌కే ఎంతో గర్వకారణమని దంతాల ఆనంద్ ఈ సందర్భంగా అభివర్ణించారు. విజయ తన విద్యాభ్యాసంలో లా కోర్సు పూర్తి చేసే సమయంలో ఏకంగా 3 గోల్డ్ మెడల్స్ (స్వర్ణ పతకాలు) సాధించి, తాను చదివిన కళాశాల కీర్తి ప్రతిష్ఠలను దశదిశలా చాటారని, నాటి నుండే ఆయనలో ఈ ప్రతిభ దాగి ఉందని గుర్తుచేశారు. న్యాయరంగంలో విజయ కుటుంబానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. విజయ మాతృమూర్తి అయిన టాగూర్ ఇందిర కూడా గతంలో ఇల్లందు ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్‌గా సుదీర్ఘ సేవలు అందించారని, నేడు అదే బాధ్యతాయుతమైన పదవిని విజయ కూడా చేపట్టడం విశేషమని హర్షం వ్యక్తం చేశారు. మేజిస్ట్రేట్ విజయ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, న్యాయవ్యవస్థలో మరింత ఉన్నత పదవులను పొందాలని దంతాల ఆనంద్ ఆకాంక్షించారు. విజయ ఎన్నిక పట్ల స్థానిక పలువురు న్యాయవాదులు, ప్రముఖులు సైతం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థినులకు డిగ్రీ పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి

◆ **బాన్సువాడ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో తొలి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు..**
◆ **విద్యార్థినులకు డిగ్రీ పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి..**
◆ **వైద్య రంగంలో సేవలందించాలని విద్యార్థులకు పిలుపు..**

బాన్సువాడ /జూన్ 27/(జన సంఘర్షణ)






బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్లో శనివారం బీఎస్సీ నర్సింగ్ కళాశాల బాన్సువాడ విద్యార్థినుల మొదటి గ్రాడ్యుయేషన్ 2 ఱ 2 ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ.. నర్సింగ్ వృత్తి సేవా దృక్పథంతో కూడుకున్నదని, ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని విద్యార్థినులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు నర్సుల పాత్ర కీలకమని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆనిప్రణతి, బాన్సువాడ నియోజకవర ప్రజాపతినిధులు, నాయకులు,విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలి బ్యాచ్ విద్యార్థినుల గ్రాడ్యుయేషన్ పూర్తవడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఎక్సైజ్ సూపర్డెంట్ చిట్టాలో బయటపడ్డ అవినీతి బాగోతం

◆ **కల్తీకల్లు దుకాణాల నుంచి నెల నెల మామూలు తీసుకున్న వారి జాబితా వెలుగులోకి.**

నిజామాబాద్ బ్యూరో /జూన్ 27/ (జనసంఘర్షణ





నిజామాబాద్ జిల్లాలో ఏరులై పారుతున్న కల్తీకల్లు అరికట్టవలసిన ఓ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ లంచాలకు ఎగబడి ఇటీవల ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణపై ఏసీబీ అధికారులు ఆయన ఇంటి పై దాడి చేయగా నోట్ల కట్టలతో పాటు పెద్ద ఎత్తున స్థిరాస్తులు బంగారం బయటపడింది. అంతేకాకుండా మాజీ ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి ప్రతినెల నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత మొదలుకొని పట్టణాల వరకు ఎవరి దగ్గర ఎంత ఎంత మామూలు తీసుకున్న చిట్టా బయటపడింది. దీనితో ఏసీబీకి చిక్కిన మల్లారెడ్డి కి నెల నెల మామూలు ఇచ్చిన కళ్ళు ముస్తేదారుల పేర్లు బయటపడడంతో కళ్ళు ముస్తేదారులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎన్నో కల్తీ కళ్ళు దుకాణాలు కొనసాగుతున్నాయి. నీ కళ ్ళ వ్యాపారం చేసే ముస్తిదారులు ప్రతి నెల ఎస్సై సీఐ సూపర్డెంట్ మామూళ్లు బుట్ట చెబుతేనే వారి కళ్ళు దుకాణాలపై దాడులు సాగవు దీనిని దృష్టిలో పెట్టుకొని అనుమతి లేని కల్తీ కళ్ళు దుకాణాలు దీనితోపాటు పెద్ద ఎత్తున కళ్ళు ముస్తేదారులు నిజామాబాద్ బోధన్ నవీపేట్ రెంజల్ నందిపేట్ వేల్పూర్ ఆర్మూర్ డిచ్పల్లి బర్దిపూర్ బోర్లం జానకంపేట్ గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రభుత్వ అనుమతులు లేకుండా కల్టికల్లు వ్యాపారం మూడు సీసాలు ఆరు పెట్టెలుగా కొనసాగుతుంది. ఎక్కడ కూడా ఈత చెట్లకు కళ్ళు గీయకుండానే కృతిమ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే ఓ జిల్లాకు చెందిన ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి దీనిని అరికట్టవలసి ఉండగా కలిపి రాజ్యమేలుతున్న వారి నుంచి నెల నెల ముడుపులు అందుకుంటూ మర్చిపోకుండా ఉండడానికి ప్రత్యేకంగా ఈ మామూళ్ల కోసం ఒక డైరీ పెట్టుకుని ఎవరెవరు ఎక్కడి నుంచి ఏ కళ్ళు డిపో నుంచి డబ్బులు వచ్చాయి ఎన్ని వచ్చాయి అన్న వివరాలు పూర్తిగా ఆ డైరీలో రాసుకున్నారు. ఈ ఏసీబీ అధికారులకు చిక్కింది ఎవరెవరు మాజీ ఎక్సేంజ్ సూపర్డెంట్ మామూలు ఇచ్చా రో వారిపై ఏసీబీ నిగా పెట్టింది. ఇక మామూలు ఇచ్చే కల్తీకల్లు వ్యాపారస్తులపై దాడులకు సిద్ధమవుతుంది. కామారెడ్డి జిల్లాలో సైతం కల్తీకల్లు వ్యాపారం జోరుగా సాగుతుంది. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో కృత్రిమ కళ్ళు విచ్చలవిడిగా కొనసాగుతూ ఎక్సైజ్ శాఖకు పెద్ద ఎత్తున ముడుపులు అందిస్తున్నారు. మూడు నెలల క్రితం బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ మామూళ్ల కోసం అద్దె గదిని తీసుకొని అక్కడనే లావాదేవీలు జరపడంతో ఏసీబీ అధికారులు దాడి చేసి జైలుకు పంపారు. మళ్లీ కామారెడ్డి జిల్లాలో గాంధారి, తాడువాయి లింగంపేట్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, పిట్లం, బిచ్కుంద మద్నూర్, పోతంగల్, కోటగిరి, రుద్రూర్, అక్బర్ నగర్, వర్ని చందూర్ లక్ష్మాపూర్ బడాపహాడ్ హనుమాజీపేట్, కోనాపూర్, గండిపేట్, మద్దెలచెరువు, డోంగ్లి, ప్రాంతాలలో కృత్రిమ కళ్ళు ఏరులై పారుతుంది. నిషేధ మత్తు పదార్థాలను వినియోగిస్తూ కృత్రిమ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ కృత్రిమ కళ్ళు తాగిన వ్యక్తులు దానికి బానిసై తమ నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారు. ఏసీబీ అధికారులు కామారెడ్డి జిల్లాలో సైతం దాడులు నిర్వహించాలంటూ ప్రజల నుంచి విజ్ఞప్తులు వెల్లడవుతున్నాయి.

## మెదక్ మున్సిపల్ కార్యాలయంలో జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

◆ **డాక్టర్.గణేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)



జిల్లాలో పల్స్ పోలియో ప్రోగ్రాం తేది: 28.06.2026( పోలియో) ఆదివారం ఉదయం 8 గంటలకు, మునిసిపల్ ఆఫిస్ లో కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రారంభోత్సవం చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, సిబ్బందికి ట్రైనింగ్స్ కూడా పూర్తి చేశామని, ఈ కార్యక్రమం కోసం పిల్లల నిపుణులైన వైద్యుల సేవలను కూడా తీసుకుంటున్నామని, ప్రజలు తమ 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఈరోజు వేయించని వారు 29,30 తేదీలలో తమ ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయించాలని, ప్రయాణాలలో వున్నవారు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేయించాలని, ఇటుకబట్టీలు, వ్యవసాయపనులు , ఇతర పని ప్రదేశాలలో వున్న పిల్లలకోసం కూడా ప్రత్యేక ఎర్పాట్లు చేశామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా.గణేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు.పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పత్రికా ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నామని, తప్పక రావలసిందిగా కోరుతున్నామని డా.గణేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

# కేసుల దర్యాప్తులో నాణ్యతకు పెద్దపీట వేయాలి

- సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి.
- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- మెదక్ జిల్లా ఎస్పీ. డి.వి శ్రీనివాస రావు.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27: (జన సంఘర్షణ)

కేసుల దర్యాప్తులో నాణ్యతకు పెద్దపీట వేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డుల నిర్వహణ, స్వాధీన వాహనాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి, బస్వరాజ్ కు రివర్డ్ మంజూరు చేశారు, శాఖ అందించిన సామగ్రిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి అన్ని రకాల విధుల్లో నైపుణ్యంపెంపొందించుకోవాలని, ప్రస్తుతం నేర్చుకుంటున్న అంశాలు సేవా కాలమంతా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో శాస్త్రీయ, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక కార్యాచరణతో త్వరగా పరిష్కరించాలని, ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, విలేజ్ పోలీస్ అధికారులు తమ గ్రామాలపై పూర్తి అవగాహనతో గ్రామ పెద్దలు, యువతతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, స్టేషన్ రికార్డులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజా శేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ కంపెనీలకు దిమ్మతిరిగే షాక్!

- 5 రోజులకే భార్య మృతి..
- రూ.50 లక్షలు ఇవ్వం అన్న కంపెనీకి కోర్టు ఊహించని తీర్పు!

విశాఖపట్నం/జూన్ 27/(జన సంఘర్షణ)

ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రీమియం కట్టించుకునేటప్పుడు ఉన్న శ్రద్ధ, కష్టకాలంలో డబ్బులు ఇచ్చేటప్పుడు చూపించవు అనడానికి ఈ ఘటనే పెద్ద ఉదాహరణ. కానీ ఒక సామాన్యుడు న్యాయపోరాటం చేస్తే గెలుపు ఎలా ఉంటుందో చూడండి!

"విషాదం: విశాఖపట్నంకి చెందిన సవర రాధ. 50 లక్షల రూపాయలకు ఎణఖీజ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. కానీ దురదృష్టవశాత్తు పాలసీ తీసుకున్న కేవలం 5వ రోజే ఆమె మరణించారు.

కంపెనీ మోసం: భార్య చనిపోయిన తీవ్ర బాధలో ఉన్న భర్త సుబ్బారావు నామినీగా క్లెయిమ్‌కి అప్లై చేస్తే.. "పాలసీ తీసుకున్న 5 రోజులకే చనిపోయారు కాబట్టి డబ్బులు ఇవ్వలేం" అని ఇన్సూరెన్స్ నిర్దాక్షిణ్యంగా రిజెక్ట్ చేసింది.

ఇన్సూరెన్స్ కంపెనీ మోసాన్ని ఎదిరిస్తూ సుబ్బారావు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా 'విశాఖపట్నం వినియోగదారుల ఫోరం' ను ఆశ్రయించారు.

సంచలన తీర్పు: కేసు విచారించిన ఫోరం చైర్మన్ ఇన్సూరెన్స్ కంపెనీకి దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. "మొదటి వాయిదా కట్టి, పాలసీ ప్రాసెస్ పూర్తయిన తర్వాత.. కస్టమర్ ఎప్పుడు చనిపోయినా డబ్బులు చెల్లించాల్సిందే! ఎలాంటి కారణం లేకుండా రిజెక్ట్ చేయడం చట్టవిరుద్ధం" అని తేల్చి చెప్పారు! ఇన్సూర్ చేసిన రూ.50 లక్షలే కాకుండా.... మొత్తంగా 53 లక్షల 50 వేలు, దానికి తోడు ఫిర్యాదికి జరిగిన నష్టానికి మరో 1 లక్ష రూపాయలు అదనంగా భర్తకు చెల్లించాలని హెచ్ఎఫ్‌సీ కి స్ట్రాంగ్ ఆర్డర్ వేసింది!

నా రిక్వెస్ట్:..




కంపెనీలు రిజెక్ట్ చేశాయని సైలెంట్ గా ఉండిపోకండి, ప్రశ్నించండి! వినియోగదారుల చట్టాల గురించి సామాన్యుడికి దక్కిన ఈ న్యాయం ప్రతి ఒక్కరికీ తెలియాలి! మీరు లేదా మీకు తెలిసిన వాళ్లు ఎప్పుడైనా ఇలాంటి ఇన్సూరెన్స్ ఇబ్బందులు ఫేస్ చేశారా? మీ అనుభవాన్ని కింద కామెంట్స్ లో పంచుకోండి.

# ఐదు వివాహాలతో బురిడీ.. నిత్య పెళ్లికూతురు అరెస్టు

అనంతపురం/జూన్ 27/(జన సంఘర్షణ)

పెద్దవడుగూరు, : ఒకటి, రెండు కాదు.. ఐదు పెళ్లిళ్లు చేసుకుని మోసాలకు పాల్పడిన నిత్య పెళ్లికూతురు వజ్రపు మణి ఎలియాస్ శ్వేతారెడ్డి ఎలియాస్ కీర్తి(27)ని శుక్రవారం అరెస్టు చేసినట్లు పెద్దవడుగూరు పోలీసులు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం దొండపూడికి చెందిన వజ్రపు పాండు కుమార్తె మణి. ఈమె విజయవాడకు చెందిన మధ్యవర్తులు సుమప్రియ, అశోక్, శశికళ, రామకృష్ణ ద్వారా వివాహాలు కుదుర్చుకునేది. ఇలాగే అనంతపురం జిల్లాపెద్దవడుగూరు మండలం కాశేపల్లికి చెందిన యాపర్ల సుధీర్రెడ్డికి పరిచయమైంది. 2025లో ఆయన ఆమెకు రూ.3.8 లక్షల ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకున్నారు. ఈ మొత్తంలో మధ్యవర్తులు నిందితురాలికి రూ.20-30 వేలే ఇచ్చేవారు. సుధీర్రెడ్డి ఇంట్లో మూడు రోజులున్న నిందితురాలు దాంపత్య జీవితం ప్రారంభించకుండానే ఒంట్లో బాగోలేదని, పుట్టింటికి వెళ్లాలని కోరింది. సుధీర్రెడ్డి, ఆమె కలిసి రైలులో ఊరికి బయలుదేరారు. నంద్యాల వద్దకు చేరగానే నిందితురాలు రైలు దిగి మాయమైంది. సుధీర్రెడ్డి రైల్వేస్టేషన్ మొత్తం గాలించి కనపడకపోవడంతో మోసపోయినట్లు గుర్తించారు. తనకు పెళ్లి చేసిన మధ్యవర్తులతో మాట్లాడేందుకు యత్నించగా ఫోన్లు స్విచాఫ్ వచ్చాయి. మణి గురించి వాకబు చేయగా, ఐదుగురిని పెళ్లిచేసుకొని మోసం చేసిందని, ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారని తేలింది. బాధితుడు 2025లోనే పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి పోలీసులు గాలించసాగారు. నిందితురాలు కర్ణాటకలోని మల్లెకుప్ప గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు తెలుసుకున్నారు. మల్లెకుప్ప నుంచి మదనపల్లెకు వస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై ఆంజనేయులు తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. నిందితురాలితో పాటు మధ్యవర్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.




# ఇన్స్టాల్ చేసిన క్షణమే.. బ్యాంక్ ఖాతా

నిజామాబాద్ బ్యూరో./జూన్ 27/(జనసంఘర్ష)

సంబంధిత వ్యక్తులకు తెలియకుండా ఇన్స్టాల్ చేసుకున్న ఒక యాప్ వల్ల బోధన్ రూరల్ పరిధిలో ఒకవ్యక్తి రూ.6.70లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ కేటుగాళ్లు దూరం నుంచే అతని ఫోన్ను నియంత్రిస్తూ, ఓటిపిలతో విడతల వారీగా డబ్బులు కాజేశారు. దీంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లు, స్క్రీన్ షేరింగ్ యాప్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబరు ఫిర్యాదుచేయాలని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.





# జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వసతులను పెంచాలి సిపిఎం డిమాండ్

బోధన్/జూన్ 27/(జన సంఘర్షణ)





ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోధన్‌లోని జిల్లా ఆస్పత్రిని సందర్శించి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది ముందుగా వైద్యులతో సంప్రదించి మాట్లాడటం జరిగింది అనంతరం వివిధ వార్డుల్లో ఉన్న రోగులను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రమేష్ బాబు మాట్లాడుతూ బోధన్ ఏరియా హాస్పిటల్ ను జిల్లా ఆసుపత్రిగా మార్చినప్పటికీ కనీసం ఏరియా హాస్పిటల్ లో ఉండే వైద్య సిబ్బంది కూడా లేకపోవడం వలన హాస్పిటల్కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రైవేట్ హాస్పటల్ కు లేదా జిల్లా కేంద్ర ఆస్పత్రికి పంపుతున్నారని హాస్పిటల్ కి వచ్చే పేద మధ్యతరగతి మహిళలు గర్భిణీలు బాలింతలకు వైద్య చికిత్స అందించటానికి గైనకాలజిస్ట్ లేరని అదేవిధంగా ఎముకల డాక్టర్లు లేరని కనీసం స్కానింగ్ తీయడానికి టెక్నీషియన్ లేరని అందువల్ల వచ్చిన రోగులకు కూడా అనేకమందికి కొన్ని మందులు ఇచ్చి పంపించేస్తున్నారని దాని మూలంగా అనేకమంది రోగాలు ప్రైవేట్ హాస్పటల్ వెళ్లి లక్షల రూపాయలు ఖర్చులు పెట్టి అప్పుల పాలవుతున్నారని ఆయన అన్నారు. బోధన్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి గారు క్యాబినెట్ ర్యాంకు తో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్నప్పటికీ జిల్లా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలని కల్పించడంలో తగినంత వైద్య సిబ్బందిని నియమించడంలో నిర్లక్ష్యం వహించటం సరైనది కాదని, ఇప్పటికైనా వెంటనే జిల్లా ఆసుపత్రి స్థాయిని పెంచడంతోపాటు వైద్య సిబ్బందిని ,టెక్నీషియన్లను, మందులను, సరిపడా ఏర్పాటు చేయాలని లేని ఎడల ప్రజలతోటి ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు వేషాల గంగాధర్, జంగం గంగాధర్, నాయకులు రాములు, నాగలక్ష్మి, అర్జున్ తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నలను కొనుగోలు చేయాలి రైతులను ఆదుకోవాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నరసమ్మ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జొన్నల కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నాణ్యత (క్వాలిటీ) పేరుతో జొన్నలను తిరస్కరించడం, కొనుగోలు చేసిన జొన్నలకు కూడా అకారణంగా చెల్లింపులో కోత విధించడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా కొనుగోలు కేంద్రంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోలేదన్నారు. రామాయంపేటలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రంలో ఉన్న జొన్నలు తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారుదీంతో ఇప్పటికే నాణ్యత పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు మరిన్ని సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి, వరి సాగుకు బదులుగా పంట మార్పిడి చేసి జొన్న పంట సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారనీ, అధికారుల సూచనలను నమ్మి రైతులు జొన్న సాగు చేసినప్పటికీ, ఇప్పుడు ఆ పంటను కొనుగోలు చేసే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం బాధాకరం అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి,నాణ్యత పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన జొన్నలకు ఎలాంటి కోతలు లేకుండా పూర్తి చెల్లింపులు జరిగేలా చూడాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి జొన్న గింజను కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడుసంతోష్,రామాయంపేట ఏరియా కమిటీ సభ్యులు బాబు, పార్టీ సభ్యులు దుర్గ భవానీ పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
ఆదివారం
28 జూన్ 2026

# బట్టతల, తిప్పి కొడితే 5 అడుగులు.. 40 మంది మహిళల్ని ఎలా మోసం చేశావురా..



తాడేపల్లిగూడెం/జూన్ 27/(జన సంఘర్షణ)

నేను ఒక ప్రముఖ మీడియా సంస్థకు సీఈఓను.. మాది చాలా రిచ్ ఫ్యామిలీ.. తల్లిదండ్రులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు.. సోదరి ఆస్ట్రేలియాలో స్థిరపడింది.. అంటూ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లను వేదికగా చేసుకుని మహిళలకు ఆకర్షణీయమైన వల వేస్తూ, పెళ్లి పేరుతో కోట్లాది రూపాయల నగదు, బంగారాన్ని కాజేస్తున్న ఒక అంతర్రాష్ట్ర నిత్య పెళ్ళికొడుకు గుట్టును ముదినేపల్లి పోలీసులు రట్టు చేశారు. తానో రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని.. తమది ఉన్నత కుటుంబమని చెప్పుకుంటూ.. మ్యాట్రిమోనీలో అమ్మాయి నుంచి డబ్బులు కాజేస్తున్న ఓ కేటుగాడికి చెక్ పెట్టారు పోలీసులు. వివరాల్లోకి వెళ్తే.. గుంటూరు జిల్లా పాండురంగనగర్‌కు చెందిన వక్కలగడ్డ సాంబశివరావు (36) అనే వ్యక్తికి ఇప్పటికే భార్య, పిల్లలు ఉన్నారు. గతంలో ఇతను ఒక పత్రికలో పనిచేసేవాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, పెళ్లి పేరుతో మహిళలను మోసం చేస్తుండటంతో సదరు పత్రికా యాజమాన్యం ఇతడిని ఉద్యోగం నుండి తొలగించి కేసు కూడా పెట్టింది. అయినప్పటికీ సాంబశివరావు తన బుద్ధి మార్చుకోలేదు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లలో ఖరీదైన వస్త్రాలు, లగ్జరీ కార్లు, బంగారు ఆభరణాలు ధరించిన ఫోటోలను పోస్ట్ చేస్తూ తానే ఆ సంస్థకు సీఈఓనని నమ్మబలికేవాడు. ముఖ్యంగా భర్త చనిపోయిన, విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటున్న మహిళలను టార్గెట్ చేసుకుని పరిచయాలు పెంచుకునేవాడు. వివాహం చేసుకుంటానని నమ్మించి, అత్యవసరంగా డబ్బు అవసరమంటూ ఒక్కొక్క బాధితురాలి నుండి రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు నగదు, బంగారు నగలు కాజేసేవాడు. సొమ్ము చేతికి చిక్కగానే వారి ఫోన్ నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టి ముఖం చాటేసేవాడు. 2020 నుంచి ఇప్పటివరకు సుమారు 40 మందికి పైగా మహిళలను ఈ విధంగా మాయమాటలతో బురిడీ కొట్టించినట్లు విచారణలో తేలింది. తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెంకు చెందిన రాజ్యలక్ష్మి, విశాఖపట్నం జిల్లా పరవాడకు చెందిన దుర్గ భవానీ, తెలంగాణలోని కోదాడకు చెందిన జ్యోతితో పాటు పలువురు మహిళలను వివాహం చేసుకుని వదిలేశాడు. ఇటీవల ముదినేపల్లి మండలానికి చెందిన ఒక మహిళకు పెళ్లి చేసుకుంటానని పరిచయమైన సాంబశివరావు, అత్యవసరంగా డబ్బు కావాలని ఆమెను నమ్మించి, బెదిరించి పది కాసుల బంగారం, ఒక లక్ష రూపాయల నగదు కాజేసి పరారయ్యాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు ముదినేపల్లి పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగుచూసింది. పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో దొంక లాగడంతో నిత్య పెళ్ళికొడుకు పాపాల భైరవం బద్దలైంది. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి.. అతని వద్ద నుండి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 24 గ్రాముల బంగారు నాన్ తాడు, 10.5 గ్రాముల ఒక జత బంగారు బుట్టలు, 23.5 గ్రాముల ఒక సాదా బంగారు చైన్, రెండు బంగారు ఉంగరాలు, ఓ కారు ఉన్నాయి. వీటితో పాటు నేరాలకు ఉపయోగించిన 6 సెల్‌ఫోన్లు, 10 సిమ్ కార్డులు, 4 బ్యాంక్ పాస్‌బుక్కులు, 9 ఏటీఎం కార్డులు. మోసాలకు వెళ్లేటప్పుడు ధరించే 4 రోల్డ్ గోల్డ్ చేతి కడియాలు, 5 రోల్డ్ గోల్డ్ ఉంగరాలు, 3 రోల్డ్ గోల్డ్ చైన్లు, పెళ్లి వస్త్రాలతో పాటు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకునే 2 పెళ్లి బాసికాలు దొరికాయి. ఈ ఘటన నేపథ్యంలో జనాలకు పోలీసులు కీలక సూచలు చేశారు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లలో వచ్చే ఇటువంటి ఆకర్షణీయమైన ప్రొఫైల్స్ పట్ల మహిళలు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, పూర్తి వివరాలు విచారించకుండా ఎవరికీ నగదు, నగలు ఇచ్చి మోసపోవద్దని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

# పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ పై డిడి శ్రీలత కక్ష్య సాధింపు చర్యలు

- న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జూన్ 27(జనసంఘర్షణ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ పై షెడ్యూల్డ్ క్యాస్ట్ డిడి శ్రీలత కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని తక్షణమే ఆమె ఆలోచన మార్చుకోవాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. భద్రాచలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ కి 16 నెలలుగా వేతనాలు ఇవ్వకపోగా గ్రీవెన్స్ లో కలెక్టర్ కు తెలియజేసినందుకు వర్కర్స్ పట్ల కక్ష సాధింపు చర్యలు పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా కొంతమంది ఉద్యోగాలు ఆపడం, మగవారిని ఆడవారి హాస్టల్ కి,ఆడవారిని మగవాళ్ళ హాస్టల్ కి ఎలాంటి రిలీవింగ్ ఆర్డర్ లేకుండా ట్రాన్స్ఫర్ చేయడం వాచ్మెన్ స్వీపర్ గా స్వీపర్లను వంట కుక్ లుగా వంట కుక్ లని హెల్పర్స్ గా చేస్తూ వారిని బెదిరింపులకు గురిచేస్తూ పనిలోకి పోవాలని లేకుంటే డ్యూటీ నుంచి తీసేస్తామని చెబుతూ ఎలాంటి ఆర్డర్స్ లేకుండా కొంతమంది డ్యూటీని నిలిపివేసిందని ఇది మంచి పద్ధతి కాదని తక్షణమే ఎస్ సీ డిడి శ్రీలత పై జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలకు 5 నుండి 10వేల మధ్య వేతనాలతో వారి కుటుంబ జీవనం నడిపించుకుంటున్నారని ఇప్పుడు అకస్మాత్తుగా నిబంధనలకు విరుద్ధంగా వేరే ఏరియాలకు హాస్టల్స్ కు పంపడం వలన రూమ్ రెంట్లు కట్టలేక పిల్లల చదివించలేక అనారోగ్యాల పాలై ఆరోగ్యం చూపించుకోలేక చాలా ఇబ్బందులతో ఉన్నారని వారి పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని వారు అన్నారు.16 నెలలుగా హాస్టల్స్ వారి తో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు వారి శ్రమకు తగ్గ ఫలితం కూడా ఇవ్వడం లేదు. ఈ వర్కర్స్ పై జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఆలోచించి నియమ నిబంధనలకు విరుద్ధంగా



వ్యవహరిస్తున్న శ్రీలత పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పి ఓ మహిళా నాయకురాలు మడకం సమ్మక్క,పి వై ఎల్ నాయకులు మట్ట నరసింహరావు, కారం జై రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: షబ్బీర్ అలీ

- ఆదిలాబాద్లో రూ.40 కోట్లతో మైనార్టీ గురుకులం, జూనియర్ కళాశాల ప్రారంభం
- మైనార్టీ విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: షబ్బీర్ అలీ
- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రుల ఆకాంక్ష





ఆదిలాబాద్,/జూన్ 27/(జన సంఘర్షణ)

ఆదిలాబాద్ పట్టణంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ.20 కోట్లతో నిర్మించిన మైనార్టీ గురుకుల బాలుర-2 విద్యాలయం, మరో రూ.20 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాల రెసిడెన్షియల్ స్కూల్ను శనివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, మహమ్మద్ అజారుద్దీన్, అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీ ఉల్లా ఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు, పాయల్ శంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో మైనార్టీ గురుకుల విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గతంలో విద్యా అవకాశాలకు దూరంగా ఉన్న మైనార్టీ విద్యార్థులకు ఇప్పుడు అత్యాధునిక వసతులతో గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, ఉచిత విద్య, భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మైనార్టీ యువత వైద్యులు,ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి మైనార్టీ కుటుంబం తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆసిఐ పై వేటు







- ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు..
- ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశాలు
- ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్‌ను ఏఆర్‌కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు
- ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశాలు.....
- దర్యాప్తు నివేదిక వచ్చే వరకు ఏఆర్‌కు అటాచ్ చేసిన పోలీసు కమిషనర్....

వరంగల్ /జూన్ 27/(జన సంఘర్షణ)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావును ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్)కు అటాచ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావుపై భూ వివాదం పరిష్కారం విషయం లో పలు ఆరోపణలు రావడంతో వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. విచారణ పూర్తయ్యే వరకు ఆయనను విధుల నుంచి తప్పించి ఏఆర్‌కు అటాచ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అధికారులు ఆరోపణలపై దర్యాప్తు నిర్వహించి సమగ్ర నివేదికను పోలీస్ కమిషనర్‌కు సమర్పించనున్నారు. నివేదిక ఆధారంగా తదుపరి పరిపాలనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ పరిణామం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో చర్చనీయాంశంగా మారింది.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ఎల్లారెడ్డిలో సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు

ఎల్లారెడ్డి/జూన్ 27/(జన సంఘర్షణ)







విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో ఎల్లారెడ్డి లో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నూతన భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ఆధునిక భవనం ద్వారా విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం, సౌకర్యవంతమైన తరగతి గదులు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. బాలికల విద్యాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన అనంతరం వందలాది మంది విద్యార్థినులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు తీసుకువచ్చి పనులను వేగవంతం చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్లు మీఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎల్లారెడ్డి నియోజకవర్గం పేర్కొన్నారు.

# షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా ముగిసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా, టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఉదయాన్నే ఆలయ ప్రాంగణంలో మహారాష్ట్ర పూజారి శేఖర్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్టించారు.ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే ఆలయం వద్ద హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదివాస్ మంత్ర హోమం,కనక దివాస్ హోమం,మండప దేవత హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లూనావత్ ప్రభు,ఉప సర్పంచ్,బానావత్ దర్యా నాయక్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ రమావత్ శంకర్ నాయక్, గ్రామ పాలకవర్గం సభ్యులు, ఆయా తండాల పెద్దలు,వసురామ్ నాయక్,రమేష్,లునావత్ శంకర్,తుకారం,కిషన్ నాయక్,గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ పరశురామ్ నాయక్,ఆయా తండాల యువతీ, యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# స్వతంత్ర పోరాట స్ఫూర్తిప్రదాత బంకించంద్ర చటర్జీ

- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు
- ఘనంగా బంకించంద్ర చటర్జీ 188వ జయంతి వేడుకలు: వందేమాతర గీతం దేశానికి స్ఫూర్తిదాయకం

మానుకోట జూన్ 27 (జన సంఘర్షణ)




భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రదాత, ప్రముఖ కవి బంకిం చంద్రచటర్జీ 188వ జయంతి వేడుకలను శనివారం మానుకోటలోని శ్రీరాం నగర్ బిసి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ, భారతదేశానికి 'వందేమాతరం' అనే అద్భుతమైన దేశభక్తి గేయాన్ని అందించిన గొప్ప మహనీయుడు బంకించంద్రచటర్జీ అని కొనియాడారు. కవిగానే కాకుండా వ్యాసరచయితగా, సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ సేవలో ఆయన తనదైన ముద్ర వేశారని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని ప్రశంసించారు.1838 జూన్ 27న పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన బంకిం చంద్రచటర్జీ, తన శక్తివంతమైన రచనలతో నాటి స్వాతంత్ర్య పోరాట సంగ్రామానికి సరికొత్త ఊపిరి లూదారని రామరాజు గుర్తుచేశారు. ఆయన కలం నుండి జాలువారిన వందేమాతర గీతం నాటి నుండి నేటి వరకు భారతదేశ యువతలో నరనరాన జాతీయవాదాన్ని, దేశభక్తిని నింపుతూనే ఉందన్నారు.1894 ఏప్రిల్ 8న తన 55 ఏళ్ల వయస్సులో బంకించంద్ర చటర్జీ మరణించినప్పటికీ, ఆయన అందించిన స్ఫూర్తి అమరమైనదని పేర్కొన్నారు. ఈ దేశభక్తి పూరిత కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రాజేశ్వరి, అర్చనలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, మహనీయుని సేవలను స్మరించుకున్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
ఆదివారం
28 జూన్ 2026

# సివిల్ వివాదాల్లో తల దూర్చిన మియాపూర్ సీఐ

- సైబరాబాద్ సీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు..



శేరిలింగంపల్లి, /జూన్27/(జన సంఘర్షణ)

మియాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ శివప్రసాద్పై సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్నారని ఆరోపణలు రాగా, సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు అతన్ని సైబరాబాద్ సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. మియాపూర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి భవన యజమానితో జరిగిన సివిల్ వివాదంలో ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అనధికారికంగా జోక్యం చేసుకున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాలతో చర్యలు తీసుకున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. ఇన్స్పెక్టర్ శివప్రసాద్పై బదిలీ వేటు కూడా పడినట్లు సమాచారం. ప్రస్తుతం అతన్ని సైబరాబాద్ సీపీ కార్యాలయంలో అటాచ్గా ఉంచుతూ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై మరిన్ని వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది. ఈ చర్యలు మియాపూర్ ప్రాంతంలో పోలీస్ అధికారులు సివిల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని స్పష్టమైన సందేశం ఇస్తున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# నా భార్య నేత్రి నరేష్తో అక్రమ సంబంధం పెట్టుకుని నాకు మోసం చేస్తుంది



బోధన్/జూన్ 27/(జన సంఘర్షణ)

కట్టుకున్న నా భార్య నాకు మోసం చేసిందని నేత్రి నరేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుని నాకు ఇద్దరు పిల్లలకు తీరని అన్యాయం చేస్తుందని, గత సంవత్సరం నుంచి నేత్రి నరేష్ తో అక్రమ సంబంధం పెట్టుకుని ఓవైపు నాకు నా పిల్లలకే కాకుండా, మూడు నెలల బాబుకు అదే విధంగా ఆమె భార్య భవానికి వారి తల్లి ,తండ్రికి ,తమ్ముడికి తీరని అన్యాయం చేస్తున్నారని, అతని భార్య భవానికి సరిగా చూసుకోకపోవడమే కాకుండా, అందరికీ టార్చర్ చేస్తున్నాడని ఈమె వల్ల, అదేవిధంగా మూడు నెలల బాబుకు కనీసం పాలు కూడా తీసుకోకుండా, మోసం చేస్తున్నాడని దీనికి కారణం నా భార్య అని పేర్కొన్నాడు. సుమారు ఎంతోమంది జీవితాలతో ఆడుకొని వారిని వశపరచుకొని వారి కుటుంబాలను రోడ్డున పడిసిన ఘనత నా భార్యకు ఉందని అన్నాడు, అందులో భాగంగా నరేష్ కూడా అతని కుటుంబం రోడ్డున పడేసుకున్నాడని దీనికి కారణం నా భార్య అని ఆయన పేర్కొన్నాడు, నేను గతంలో రుద్రూరు పోలీస్ స్టేషన్ కు చాలా సార్లు న్యాయం కోసం వెళ్లడం జరిగిందని ఎస్సై సాయన్న తనకు న్యాయం చేయలేదని తనకు కొట్టి వెళ్ళగొట్టడం జరిగిందని, నాకు న్యాయం చేయలేదని కనీసం కౌన్సిలింగ్ కూడా చేయలేదని అన్నారు, నా భార్యను అడ్డం పెట్టుకొని అమాయకులపై తప్పుడు కేసులు పెట్టించడమే కాకుండా ఇబ్బంది పలు చేసిన ఘనత ఉందని ఆయన పేర్కొన్నాడు, నాకు అన్యాయం జరిగిందని ఎస్ఐ సాయన్న తనకు కొట్టడం జరిగిందని నాకు న్యాయం చేయలేదని ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోలేదని గతంలో రుద్రూరు చౌరస్తాలో ఆందోళన చేసిన వైనం కూడా ఉందని తనకు న్యాయం చేయాలని ఆయన తెలపడం జరిగింది, తనకు న్యాయం చేసి తన భార్య వల్ల ఎంతో కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండడం కోసం ఎంతో మంది మీద అక్రమ కేసులు కాకుండా ఉండడం కోసం తాను ఏసీపీ బోధన్ శ్రీనివాస్ సార్ కు కలవడం జరిగిందని అదేవిధంగా బోధన్ సబ్ కలెక్టర్ కూడా కలవడం జరిగిందని బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ కూడా వెళ్లడం జరిగిందని, ఆయన పేర్కొన్నాడు. తన భార్య ఒక మాయలేడి అని ఎంతో కుటుంబాలను రోడ్డున పడేస్తుందని ఆమెను కౌన్సిలింగ్ చేసి కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని పేర్కొన్నాడు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



ఖమ్మం జిల్లా/జూన్ 27/(జన సంఘర్షణ)

పెద్దవాళ్లే లంచాలు తీసుకోవాల్నా, తాము కూడా ప్రభుత్వ అధికారులముగా అందుకే తాము కూడా తాము కూడా లంచాలు తీసుకుంటాం అంటూ పంచాయతీ కార్యదర్శులు కొందరు లంచాలకు ఎగబడుతున్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేశ్ను శనివారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ రమేష్ కథనం మేరకు.. ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన ఓ రైతు తన తండ్రి ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో రేకుల గది నిర్మాణానికి, ఇంటి నంబర్ కోసం గత నెల 19న దరఖాస్తు చేసుకున్నాడు. ఇంటి నిర్మాణం అనుమతి, ఇంటి నంబర్ కేటాయించటానికి పంచాయతీ కార్యదర్శి సురేష్.. బాధితుడ్ని రూ .40వేలు లంచం డిమాండ్ చేశారు. అంత నగదు ఇచ్చుకోలేనని రూ .25 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం ముదిగొండలోని రైతు వేదిక వద్ద బాధితుడి వద్ద నుం రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా సురేశ్ను రెడ్ హ్యాండ్గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. అనంతరం బాణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చి విచారణ చేపట్టారు. అక్కడ ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశామన్నారు.

# పిడుగుపాటుతో ములుగులో విషాదం 21 ఆవులు మృతి



ములుగు జిల్లా/జూన్ 27/(జన సంఘర్షణ)

తాడ్వాయి మండలం అంకంపల్లి గ్రామంలో నిన్న రాత్రి శుక్రవారం రాత్రి ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కురుస్తున్న సమయంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో, ఇంటి సమీపంలోని పొలంలో కట్టివేసి ఉన్న 21 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ అకస్మిక ఘటనతో పశువుల యజమాని సమ్మయ్యతో పాటు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో పశువులు మరణించడంతో యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

# సర్ విజయవంతానికి బూత్ స్థాయిలో పనిచేయాలి

- బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- భద్రాచలంలో బీజేపీ అత్యవసర సమావేశం: ఓటరు జాబితా సవరణపై చర్చ
- బీజేపీ బీఎల్ఏ-2 ఏజెంట్లకు ఐడీ కార్డుల పంపిణీ
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: బీజేపీ
- ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బీజేపీ నాయకులకు అవగాహన

భద్రాచలం జూన్ 27 (జన సంఘర్షణ)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కోసం బీజేపీ శ్రేణులు బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఈ విషయమై అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 'సర్' కార్యక్రమాన్ని ప్రతీ బూత్ స్థాయిలో అత్యంత సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. పార్టీ తరఫున నియమితులైన ప్రతి బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ-2) తమకు కేటాయించిన పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను గమనిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా చూడాలని, అదే సమయంలో ఓటర్ల మార్పులు, చేర్పులు తొలగింపుల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో భాగంగా ఓటరు సవరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించే పార్టీ దీూా-2 ఏజెంట్లకు అధికారిక గుర్తింపు కార్డులను బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జరిగిన చర్చా వేదికలో, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమ కార్యాచరణ, బూత్ స్థాయి బాధ్యతలు, ఎన్నికల సంఘం విధించిన నిబంధనలపై నాయకులకు, ఏజెంట్లకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ ప్రాముఖ్యత కలిగిన సమావేశంలో



బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ బీఎల్ఏ ఇంచార్జ్ కుంజా సంతోష్, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ పాల్గొని తమ సూచనలను అందించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, జి వెంకటేశ్వర్లు, గురు సాయి, కనసాని శ్రీనివాస్, పద్మావతి, రామాచారి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ మండల వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి






నిజామాబాద్ బ్యూరో./జూన్ 27/(జన సంఘర్షణ)

అవినీతి అక్రమాలకు పాల్పడే ఫర్టిలైజర్ డీలర్లకు అండగా మండల వ్యవసాయ అధికారిని మహేశ్వరి ఉంటూ వారి అవినీతికి ప్రోత్సహించడంతో. ఎయిర్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు చేస్తారని ముందుగానే డీలర్లకు సమాచారం ఇచ్చినందుకు ఆమెను సస్పెండ్ చేశారు. అధికారులే ఇలాంటి అక్రమార్కులకు అండగా ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులే ఇలాంటి అక్రమాలకు పాల్పడడం పట్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.. జుక్కల్ మండల వ్యవసాయ అధికారిణి..మహేశ్వరిని మూడు నెలలపాటు సస్పెండ్ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. కొంతకాలం క్రితం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జుక్కల్ మండలంలోని ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేసేందుకు వచ్చారు. ఈనేపథ్యంలో తనిఖీ అధికారులు వస్తున్నారని ముందస్తు సమాచారాన్ని దుకాణదారులకు, వ్యాపారులకు వాట్సప్గ్రూపు ద్వారా సమాచారం చేరవేశారనే ఆరోపణలపై మహేశ్వరిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వ్యాపారులు, దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా కాలంచెల్లిన మందులు, లోపాలు ఉన్న మందులు, ఎరువులను వెంటనే దుకాణం నుంచి తీసివేయాలంటూ వాట్సాప్మెసేజ్ ద్వారా సూచించినట్లు ఫిర్యాదులు అందడంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఇలాంటి అధికారిని పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# దళిత, గిరిజన జర్నలిస్టుల ఆత్మగౌరవమే మా లక్ష్యం



కోటగిరి /జూన్ 27/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల ఆత్మగౌరవమే తమ లక్ష్యమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న పేర్కొన్నారు. దళిత, గిరిజన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న సామాజిక వివక్షను ఖండిస్తూ, అక్రిడేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ తేది సోమవారం రోజున హైదరాబాద్లోని ఐ ఛ పి ఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బలోపేతంలో భాగంగా కోటగిరి మండల కేంద్రానికి విచ్చేసిన అయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రిడిటేషన్ల విషయంలో దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రి డిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యం కొనసాగుతోందని, దళిత, గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతోందని అన్నారు. 2926లో ముగిసిన అక్రిడిటేషన్లను సంవత్సరాల తరబడి కొనసాగించడపై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం కలిగించినప్పుడే దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు నూరుశాతం రాయితీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు, యూటూబ్ చానళ్ళు అని భేదం తీసుకొని వచ్చి, జర్నలిస్టుల మధ్య చిచ్చుపెట్టడం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు. ఈ నెల 28వ తేదీలోగా తమ దళిత, గిరిజన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి అయన డిమాండ్ చేశారు. లేదంటే జరిగే ఎలాంటి నష్టానికైనా ప్రభుత్వమే బాధ్యత వహించాలని అయన హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చూపించిన మార్గంలోనే తాము నడుస్తున్నామని, అలాగని మా దళిత, గిరిజన జర్నలిస్టులకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకునే ప్రసక్తేలేదని అయన ప్రకటించారు. ఈ ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు తమ మద్దతును ప్రకటించి, పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపునిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నవారు పుప్పల సైదయ్య బి రాములు మోరే జీవన్ మీడియా రాము భీమ్రావు అర్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై యాక్సిడెంట్.. మహిళ మృతి



నిజామాబాద్/జూన్ 27/(జన సంఘర్షణ)

నిజామాబాద్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో కర్నె మంజుల (35) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలిపారు. మృతురాలి భర్త కర్నె లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు జరుపుతున్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co